13 నుంచి సీఎం పర్యటనలు

- మొత్తం 54 నియోజకవర్గాల్లో సభలు
- వరుసగా 16 రోజులపాటు నిర్వహణ
- 28 వరకు ప్రజా ఆశీర్వాద సభలు

హైదరాబాద్, నవంబర్ 4 (నమస్తే తెలంగాణ): సీఎం కేసీఆర్ నియోజకవర్గాల పర్యటన రెండో షెడ్యూల్ ఖరారైంది. ఈ నెల 13 నుంచి 28వ తేదీ వరకు సీఎం కేసీఆర్ 16 రోజులపాటు నియోజకవర్గాల పర్యటన కొనసాగనున్నది. 54 నియోజకవర్గాల సభల్లో కేసీఆర్ పాల్గొననున్నారు. ఈ నెల 28న గజ్వేల్ నియోజకవర్గంలో జరిగే ప్రజా ఆశీర్వాద సభతో అధినేత పర్యటన ముగియనున్నది. ఈ ఎన్నికల్లో సీఎం కేసీఆర్ నిర్వహిస్తున్న ప్రజా ఆశీర్వాద సభల్లో ఈ నెల 25న జీహెచ్ఎంసీ పరిధిలోని 24 అసెంబ్లీ నియోజకవర్గాల సమాహారంగా బీఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభ నిర్వహించనున్నది. ఈ నెల 13 నుంచి 28వ తేదీ వరకు ప్రజా ఆశీర్వాద సభలు నిర్వహించనున్నారు.

16 రోజులు.. 54 చోట్ల సభలు

తేదీ	నియోజకవర్గాలు
13-11-2023	అశ్వారావుపేట, బూర్గంపాడు (భద్రాచలం+పినపాక), నర్సంపేట
14-11-2023	పాలకుర్తి, నాగార్జునసాగర్, ఇబ్రహీంపట్నం
15-11-2023	బోధన్, నిజామాబాద్ (అర్బన్), ఎల్లారెడ్డి, మెదక్
16-11-2023	ఆదిలాబాద్, బోథ్, నిజామాబాద్ (రూరల్), నర్సాపూర్
17-11-2023	కరీంనగర్, చొప్పదండి, హుజూరాబాద్, పరకాల
18-11-2023	జనగామ (చేర్యాల)
19-11-2023	అలంపూర్, కొల్లాపూర్, నాగర్‌కర్నూల్, కల్వకుర్తి
20-11-2023	మానకొండూర్, స్టేషన్‌ఘన్‌పూర్, నకిరేకల్, నల్లగొండ
21-11-2023	మధిర, వైరా, డోర్నకల్, సూర్యాపేట
22-11-2023	తాండూరు, కొడంగల్, మహబూబ్‌నగర్, పరిగి
23-11-2023	మహేశ్వరం, వికారాబాద్, జహీరాబాద్, పటాన్‌చెరు
24-11-2023	మంచిర్యాల, రామగుండం, ములుగు, భూపాలపల్లి
25-11-2023	హైదరాబాద్ పబ్లిక్ మీటింగ్ (భారీ బహిరంగ సభ)
26-11-2023	ఖానాపూర్, జగిత్యాల, వేములవాడ, దుబ్బాక
27-11-2023	షాద్‌నగర్, చేవెళ్ల, అందోల్, సంగారెడ్డి
28-11-2023	వరంగల్ (తూర్పు+పశ్చిమ), గజ్వేల్

కోనాయిపల్లిలో కేసీఆర్ పూజలు

- వెంకన్న సన్నిధిలో నామినేషన్ పత్రాలపై సీఎం సంతకాలు
- ఒక సెట్‌కు మంత్రి హరీశ్ పూజలు
- మురిసిన కోనాయిపల్లివాసులు
- సీఎం కేసీఆర్‌పై గులాబీ పూలవర్షం

సిద్దిపేట, నవంబర్ 4 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం కోనాయిపల్లి వేంకటేశ్వరాలయంలో సీఎం కేసీఆర్ ప్రత్యేక పూజలు చేశారు. శనివారం మంత్రి హరీశ్‌రావుతో కలిసి ఆలయాన్ని దర్శించుకున్నారు. నామినేషన్ వేసే ముందు ప్రతిసారి సీఎం కేసీఆర్ కోనాయిపల్లి స్వామి వారి ఆశీస్సులు తీసుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. ఆలయంలో తొలుత ధ్వజస్తంభానికి మొక్కి, గుడి చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అనంతరం సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు నామినేషన్ పత్రాలను స్వామి వారి సన్నిధిలో పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు పూజలు నిర్వహించి నామినేషన్ పత్రాలను అందించి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం సీఎం కేసీఆర్ గజ్వేల్, కామారెడ్డి శాసనసభకు వేసే(రెండు సెట్లు) నామినేషన్ పత్రాలపై సంతకాలు చేశారు. 9న గజ్వేల్, కామారెడ్డిలో సీఎం కేసీఆర్, సిద్దిపేటలో మంత్రి హరీశ్‌రావు తమ నామినేషన్లు వేయనున్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు సంతోష్‌కుమార్ పాల్గొన్నారు. పూజా కార్యక్రమం అనంతరం సీఎం కేసీఆర్ బయటకు వచ్చి ప్రజలకు అభివాదం చేశారు.

సిద్దిపేట జిల్లాలోని కోనాయిపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజల అనంతరం సీఎం కేసీఆర్‌కు నామినేషన్ పత్రాలు అందజేస్తున్న వేదపండితులు జనమంచి సీతారామశర్మ, మల్లావఝుల రామశర్మ. చిత్రంలో మంత్రి హరీశ్‌రావు తదితరులు

దేశ్‌కే నేత అంటూ నినాదాలు

ఆలయానికి వచ్చిన సీఎం కేసీఆర్‌కు గ్రామస్థులు, మహిళలు, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. సీఎం కేసీఆర్‌కు నుదిట తిలకం దిద్దారు. పార్టీ శ్రేణుల వద్దకు వచ్చి అభివాదం చేసి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా 'దేశ్‌కీ నేత సీఎం కేసీఆర్' అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. హ్యాట్రిక్ సీఎం కేసీఆర్ అంటూ ఫ్లకార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా తెలంగాణ పాటల పందిరి సీడీని సీఎం కేసీఆర్ ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌పై పార్టీ శ్రేణులు గులాబీ పూల వర్షం కురిపించారు.

తెలంగాణపైకి డీకే బ్యాచ్

మొదటిపేజీ తరువాయి...

టికెట్లైనా, హామీలైనా, పంపకాలైనా ఏదైనా సరే కన్నడ నాయకుల ఆదేశాల అనుసారమే జరుగుతున్నవనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పుడు నేరుగా తెలంగాణపై దాడికి తెగబడేందుకు కుట్రకు తెరలేపారు. ఇందులో భాగంగానే కాంగ్రెస్ అధిష్ఠానం తెలంగాణలో ఆ పార్టీ తరుపున ఎన్నికల పరిశీలకులుగా మొత్తం కర్ణాటక నేతలనే నియమించింది. 10 మంది క్లస్టర్ ఇన్‌చార్జీలతోపాటు 48 నియోజకవర్గాలకుగానూ మొత్తం 58 మందిని పరిశీలకులుగా నియమించింది. వీళ్లంతా కూడా కర్ణాటక రాష్ట్రానికి చెందిన వారే కావడం గమనార్హం. ఇందులో మెజార్టీ నేతలు ఇటీవల జరిగిన కర్ణాటక ఎన్నికల్లో పోటీ చేసినవారే. దీన్ని బట్టి కాంగ్రెస్ అధిష్ఠానం తెలంగాణపై దండయాత్రకు కర్ణాటక నేతలను పురిగొల్పుతున్నదనే విషయం స్పష్టమవుతున్నది. ఒక్క కర్ణాటక రాష్ట్రానికి చెందిన వారినే పరిశీలకులుగా నియమించడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కర్ణాటక కుట్రల ఫార్ములాను తెలంగాణలో అమలు చేయడానికే ఇలా చేసిందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

తెలంగాణపై కన్నడ కుట్రలు!

అమలు చేయలేని ఇబ్బడి ముబ్బడి హామీలను కుమ్మరించి కాంగ్రెస్ పార్టీ కర్ణాటకలో అధికారంలోకి వచ్చింది. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడం సాధ్యం కాదని ఆ పార్టీకి తెలిసినప్పటికీ అధికారం 'చే' జిక్కించుకోవడడమే లక్ష్యంగా హామీలను కురిపించింది. తీరా అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కన్నడనాట కరెంట్ కష్టాలు మొదలయ్యాయి. రైతులకు ఏడు గంటల హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు కేవలం 5 గంటల కరెంట్ కూడా ఇవ్వలేకపోతున్నది. గతంలో 40 శాతం ఉన్న కమీషన్ ఇప్పుడు 50 శాతానికి పెరిగినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతోపాటు సీఎం కుర్చీ కోసం నేతల మధ్య కయ్యం మొదలైంది. పార్టీలో అంతర్గత కుమ్ములాటలు, కుర్చీ కోసం కొట్లాటతో కర్ణాటకలో పాలన అస్తవ్యస్తంగా మారిపోయింది. కర్ణాటక రాష్ట్రాన్ని విజయవంతంగా భ్రష్టుపట్టించిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు తెలంగాణను కూడా ఆగంజేసేందుకు కంకణం కట్టుకున్నది. ఇందులో భాగంగానే గెలుపు కోసం కర్ణాటక కుట్రలను తెలంగాణలో అమలు చేసేందుకు కుతంత్రాలు పన్నుతున్నది. అందుకే గత ఎన్నికల్లో కర్ణాటక ప్రజలను విజయవంతంగా మోసం చేసిన ఆ రాష్ట్ర కాంగ్రెస్ నేతలను తెలంగాణపై దాడికి పురిగొల్పుతున్నది. తద్వారా తెలంగాణ ప్రజలను కూడా మోసం చేసేందుకు కుట్రలు చేస్తున్నదే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఓవైపు నోట్ల కట్టలు.. మరోవైపు హైదరాబాద్‌పై విషం

తెలంగాణ రాష్ట్రాన్ని కుట్రలు, కుతంత్రాలకు నెలవుగా మార్చేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తున్నదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇందుకోసం ఎన్నికలను వేదికగా మార్చుకుందనే విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికే తెలంగాణ ఎన్నికల్లో పంపిణీ కోసం కర్ణాటక నుంచి పెద్ద మొత్తంలో నోట్ల కట్టలు రాష్ట్రంలోకి చేరాయనే ఆరోపణలు ఉన్నాయి. కొన్ని రోజుల క్రితం కర్ణాటకకు చెందిన ఇద్దరు కీలక నేతల సన్నిహితుల ఇండ్లలో కోట్ల కొద్ది డబ్బులను అక్కడి ఐటీ అధికారులు స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. ఇప్పుడు కర్ణాటక కాంగ్రెస్ హైదరాబాద్‌పైనా విషం కక్కుతున్నది. హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకొనేందుకుగానూ కుట్రలకు తెరలేపింది. ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ పలు పరిశ్రమలకు లేఖ రాసినట్టు వార్తలు వస్తున్నాయి. తెలంగాణలో ఉన్న ప్రఖ్యాత కంపెనీలను కర్ణాటకు రావాల్సిందిగా ఆహ్వానించినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఓవైపు నోట్ల కట్టలతో తెలంగాణ ప్రజలను కొనుగోలుకు కుట్రలు చేస్తూనే మరోవైపు హైదరాబాద్, తెలంగాణలోని పరిశ్రమలను తన్నుకుపోయేందుకు ప్రయత్నిస్తున్నదని కాంగ్రెస్‌పై తెలంగాణవాదులు మండిపడుతున్నారు.

బీజేపీ, కాంగ్రెస్‌కు అభ్యర్థులు కరువు

- బాన్సువాడ బీఆర్ఎస్ అభ్యర్థి పోచారం

బాన్సువాడ, నవంబర్ 4: రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్‌కు అభ్యర్థులు లేరని, ఇతర ప్రాంతాల వారిని పోటీకి నిలబెడుతున్నారని బాన్సువాడ బీఆర్ఎస్ అభ్యర్థి పోచారం శ్రీనివాసరెడ్డి విమర్శించారు. శనివారం ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్లు దాఖలు చేశారు. అనంతరం మాట్లాడుతూ.. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలనలో ప్రజలు, రైతులు, అన్ని వర్గాల వారు సుభిక్షంగా ఉన్నారని, రాబోవు రోజుల్లో మూడోసారి ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని, కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కాబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు.

బాన్సువాడలో నామినేషన్ దాఖలు చేస్తున్న స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి

రెండోరోజు 140 నామినేషన్లు

హైదరాబాద్, నవంబర్ 4 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా రెండో రోజైన శనివారం 140 నామినేషన్లు దాఖలయ్యాయి. వివిధ నియోజకవర్గాల నుంచి అధికార బీఆర్ఎస్ అభ్యర్థులు పలువురు నామినేషన్లు దాఖలు చేశారు. వీరితోపాటు కాంగ్రెస్, బీజేపీ, ఇండిపెండెంట్ అభ్యర్థులు నామినేషన్లు సమర్పించారు. బీఆర్ఎస్ బాన్సువాడ అభ్యర్థిగా పోచారం శ్రీనివాస్‌రెడ్డి, దేవరకొండ నుంచి రవీంద్రకుమార్, భువనగిరి నుంచి పైళ్ల శేఖర్‌రెడ్డి తమ నామినేషన్లు దాఖలు చేశారు.

నిరాధారం.. అవాస్తవం

- డ్యామ్ సేఫ్టీ నివేదిక తప్పులతడక
- వాస్తవాలు గ్రహించకుండానే రిపోర్టు
- 17అంశాలపై సమాచారం ఇస్తే 11 మాత్రమే ఇచ్చామంటారా?
- వాటిని పరిశీలించకుండా హడావుడిగా నివేదిక
- పరీక్షించకుండానే కారణాలు ఎలా నిర్ధారిస్తారు?
- నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ కమిటీ నివేదికపై తెలంగాణ మండిపాటు
- ఎన్‌డీఎస్‌ఏ చైర్మన్‌కు రజత్‌కుమార్ లేఖ
- రిపోర్టులోని అంశాలపై అభ్యంతరాలు
- పునరుద్ధరణకు సహకరించాలని విజ్ఞప్తి

హైదరాబాద్, నవంబర్4 (నమస్తే తెలంగాణ): మేడిగడ్డ లక్ష్మీబరాజ్ కుంగిన ఘటనపై పరిశీలనకు నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) నియమించిన కమిటీ పూర్తిగా నిరాధారమైన అంశాలతో, హడావుడిగా నివేదిక ఇచ్చిందని రాష్ట్ర సాగునీటి పారుదలశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పరీక్షలు పూర్తిగా చేయకుండా, వాస్తవాలు గ్రహించకుండానే బరాజ్ కుంగుబాటుకు కారణాలపై కమిటీ నిర్ధారణకు వచ్చిందని పేర్కొంటూ ఎన్‌డీఎస్‌ఏ చైర్మన్ సంజయ్‌కుమార్ సిబల్‌కు శనివారం లేఖ రాశారు. నివేదికలోని అంశాలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. రిపోర్టులోని అంశాలు చాలా వరకు నిరాధారమైనవని, వాస్తవాలను పూర్తిగా అర్థం చేసుకోకుండానే నివేదిక ఇచ్చారని తెలిపారు. ప్రాజెక్టు పునరుద్ధరణకు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.

లేఖలోని అంశాలు ఇలా

- 20 అంశాలపై సమాచారం అడిగితే 11 మాత్రమే ఇచ్చామనడం పూర్తిగా అబద్ధం. ఇంటరాక్టివ్ సమావేశాల్లో కమిటీ కోరిన అన్ని పత్రాలు చూపించాం. 29లోగా అన్ని పత్రాలను ఇవ్వాలని చెప్పి 27నే లేఖ రాశారు. సమయం లేకున్నా సరే 20 పత్రాల్లో 17 పంపించాం.మిగిలిన మూడింటిని నవంబర్ 1న మెయిల్ చేశాం.వాటిని పరిశీలించకుండానే హడావుడిగా నివేదిక ఇచ్చారు.
- ఎన్‌డీఎస్ కమిటీ ఎలాంటి అధ్యయనం, భూగర్భ పరీక్షలు లేకుండానే పిల్లర్ కుంగుబాటును ఎలా నిర్ధారిస్తారు. బరాజ్ పునాది పూర్తిగా నీటితో నిండి ఉంది. నీటిని మళ్లించి బరాజ్ నిర్మాణాలను క్షుణ్ణంగా పరిశీలించేందుకు వీలుగా కాఫర్ డ్యాం నిర్మాణం చేపట్టాం. ఆ పరిశోధనాత్మక పని పూర్తయిన తర్వాత మాత్రమే పియర్ల మునకకు కారణాలు అంచనా వేయగలుగుతాం. అప్పటి వరకు కమిటీ నివేదికను అంగీకరించబోం.
- అప్‌స్ట్రీమ్ సెకాంట్ పైల్స్ వైఫల్యం సహా రాష్ట్ర తదితర కారణాలు బరాజ్ వైఫల్యానికి ప్రాథమిక కారణమని రిపోర్టులో పేర్కొన్నారు. ఇది పూర్తిగా విరుద్ధం.మేడిగడ్డ బరాజ్‌లోని అప్‌స్ట్రీమ్, డౌన్‌స్ట్రీమ్ సెకాంట్ పైల్స్‌కు మెయిన్ రాఫ్ట్‌తో ఫ్లెక్సిబుల్ జాయింట్ ఏర్పాటు చేశాం. ఆ ఫ్లెక్సిబుల్ జాయింట్ కోసం ప్రోటోటైప్‌ను సీడబ్ల్యూసీనే అభివృద్ధి చేసింది. దీనిని ఉత్తరాఖండ్‌లోని తపోవన్ ప్రాజెక్ట్‌లోనూ ఉపయోగించారు.
- బీఐఎస్ సూచించిన ప్రమాణాలు, సంబంధిత మార్గదర్శకాలకు అనుగుణంగా సెకాంట్ పైలింగ్ కార్యకలాపాలు నిర్వహించాం. బ్లాక్‌ల అప్‌స్ట్రీమ్, డౌన్‌స్ట్రీమ్‌లో సెకెంట్ పైలింగ్, డబుల్ పియర్లలో క్రాస్ కటాఫ్‌ల అమరిక, గైడ్ వాల్ ఆర్‌సీసీతో నిర్మించాం. సెకాంట్ పైల్స్ పొడవునా ఆర్‌సీసీ గైడ్‌వాల్‌ను కూడా నిర్మించాం. సెకాంట్ పైలింగ్‌లో వినియోగించిన సిమెంట్, రా కంకర, ఫైన్ కంకర, స్టీల్‌ను ఐఎస్ కోడ్‌ల ప్రకారం ఫీల్డ్ ల్యాబ్‌లలో క్రమం తప్పకుండా పరీక్షించాం. రాఫ్ట్, కటాఫ్ మధ్య సెకాంట్ పైల్స్, ప్లింత్ కనెక్షన్‌ని అమలు చేస్తున్నప్పుడు పకడ్బందీగా నాణ్యత నియంత్రణ తనిఖీలు నిర్వహించాం. కాబట్టి ప్రాజెక్ట్ అమలు సమయంలో నాణ్యత నియంత్రణకు సంబంధించిన ఎన్‌డీఎస్‌ఏ కమిటీ తన రిపోర్ట్‌లో చేసిన వ్యాఖ్యలు పూర్తిగా నిరాధారమైనవి.
- ఆప్ లిఫ్ట్‌ను ఒత్తిడిని పరిగణనలోకి తీసుకుని ఐఎస్ కోడ్ 6966 – పార్ట్ 1(1989), సీబీఐపీ మాన్యువల్ నంబర్ 179–వాల్యూమ్ 1, 2ని అనుసరించి బరాజ్ స్టిల్లింగ్ బేసిన్ ఫ్లోర్‌ను ఆర్‌సీసీ రాఫ్ట్‌గా రూపొందించాం. స్టిల్లింగ్ బేసిన్ రాఫ్ట్‌పై ఉన్న ఒత్తిడిని తగ్గించడానికి ప్రెజర్ రిలీఫ్ వాల్వ్‌లు, డ్రైనేజీ అమరిక ఏర్పాటు చేశాం.
- రివిజన్ ఆప్రాన్ డిజైన్ ఏర్పాటు అంశం ఇప్పటికే ఎస్‌డీఎస్‌వో, ఫీల్డ్ స్టాఫ్ నోటీసులో ఉంది. అందుకు సంబంధించిన మోడల్ స్టడీస్‌ను ఐఐటీ హైదరాబాద్‌తో కలిసి సంయుక్తంగా నిర్వహించాం. దీనికి సంబంధించిన తుది సిఫార్సులను ఎన్‌డీఎస్‌ఏకు అందిస్తున్నాం. వాటిపై నిర్దిష్ట వ్యాఖ్యలను స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నాం. గత మూడేండ్లుగా బేసిన్‌లో నిరంతర వర్షాలు, బరాజ్‌లో ప్రవాహాలతో రివిజన్ ఆప్రాన్‌ను అమలు చేయడానికి అవకాశం లేకుండా పోయింది.
- 13.12.2021 నుంచి డ్యామ్ భద్రతా చట్టం అమలులోకి వచ్చింది. నిర్మాణాల ఎత్తు, ఇతర వివరాలకు సంబంధించిన నిబంధనలు పేర్కొన్నా ఇప్పటికీ స్పష్టత ఇవ్వలేదు. తెలంగాణ ఎస్‌డీఎస్‌వో ఈ విషయంలో ఎన్‌డీఎస్‌ఏ నుంచి అనేక వివరణలను కోరింది. వాస్తవానికి సవరించిన మార్గదర్శకాల అభివృద్ధిలో తెలంగాణ ఎస్‌డీఎస్‌వో పాత్రను ఎన్‌డీఎస్‌ఏనే ప్రశంసించింది. ఆ వివరణల ప్రకారం మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లు 12–07–2023న మాత్రమే నిర్దేశిత ఆనకట్టల జాబితాలో చేర్చారు. మేడిగడ్డ బరాజ్‌ను నవీకరించిన జాబితాలో జూలై, 2023 నెలలో ఉంది. రుతుపవనాల ముందస్తు తనిఖీని నిర్వహించడం సాధ్యం కాలేదు.. చట్టం కింద అవసరమైన ఇతర తనిఖీ చేశాం, ఆ నివేదికలు ఇప్పటికే అందజేశాం.
- అన్నారం, సుందిళ్ల బరాజ్‌లకు సంబంధించిన వ్యాఖ్యలు నిరాధారమైనవి, నిపుణుల కమిటీ రెండు బరాజ్‌లనూ సందర్శించలేదు. ఆ రెండూ ఎన్‌డీఎస్ చట్టం కింద పేర్కొన్న ఆనకట్టల జాబితాలో చేర్చారు. చట్టంలోని నిబంధనలను పూర్తిగా పాటించేందుకు ఎస్‌డీఎస్‌వో అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటుంది.
- బరాజ్‌ల వంటి నీటి మళ్లింపు నిర్మాణాలు ఉపరితల ప్రవాహాలు, ఉప–ఉపరితల ప్రవాహాలు, ఒత్తిడి, స్కోర్స్, నిష్క్రమణ ప్రవణతలు, టెయిల్‌ఎండ్ నీటి మట్టం వంటి అనేక రకాల లోడింగ్ పరిస్థితులకు లోబడి ఉంటాయి. ఈ సవాళ్లను వ్యక్తిగతంగా, సమిష్టిగా పరిగణిస్తారు. బీఐఎస్, సీబీఐపీ బ్యూరో జీల మాన్యువల్స్‌ను దేశంలోని ఒక ప్రముఖ సంస్థగా పరిగణిస్తున్న తెలంగాణ రాష్ట్ర సీడీవో మార్గదర్శకాలను పక్కాగా అనుసరించాం. హైడ్రాలజీ, కాస్టింగ్, ఇరిగేషన్ ప్లానింగ్, పర్యావరణ అనుమతులు తదితర అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత 06.06.2018న జలశక్తి మంత్రిత్వ శాఖకు చెందిన సాంకేతిక సలహా కమిటీ కాళేశ్వరం ప్రాజెక్టుకు ఆమోదం తెలిపింది.

తెలంగాణ అగ్రగామి

2018 ఏప్రిల్ 9న అప్పటి కేంద్ర జల సంఘం చైర్మన్ మసూద్ హుస్సేన్ సీడబ్ల్యూసీ చీఫ్ ఇంజినీర్లతో కలిసి కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను సందర్శించారు. తెలంగాణ ప్రభుత్వం పనులను వేగవంతంగా పూర్తి చేసినందుకు అభినందించారు. ప్రాజెక్ట్ ను 'ఇంజనీరింగ్ మార్వెల్'గా అభివర్ణించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ, జీవావరణంపై అద్భుతమైన సానుకూల ఫలితాలు వస్తున్నాయి. రాష్ట్రంలో వ్యవసాయోత్పత్తి 300 శాతం పెరిగింది. ఉపరితల నీటి సరఫరా, భూగర్భ జలాశయాల రీచార్జ్ కారణంగా సగటు భూగర్భజల మట్టం 7 మీటర్లకు పైగా పెరిగింది. మత్స్య, పర్యాటక రంగాల్లో విపరీతమైన వృద్ధి నమోదవుతున్నది. కాళేశ్వరం ప్రాజెక్ట్ మొత్తం సానుకూల ప్రభావం ఫలితంగా రాష్ట్రం ఏర్పడే సమయానికి 1.28 లక్షల నుంచి అత్యధిక తలసరి ఆదాయం రూ. 3.17 లక్షలతో దేశంలో తెలంగాణ అగ్రగామిగా నిలిచింది. ఈ నేపథ్యంలో సాధ్యమైనంత త్వరగా సమర్థ సిఫారసులు చేసేందుకు, ప్రాజెక్టు పునరుద్ధరణకు రాష్ట్ర ఏజెన్సీలతో సహకరించాలి.

త్వరలో బరాజ్ పునరుద్ధరణ

నిపుణుల అధ్యయనం అనంతరం చర్యలు.. నిర్మాణ సంస్థ ఎల్‌అండ్‌టీ ప్రకటన

హైదరాబాద్, నవంబర్ 4 (నమస్తే తెలంగాణ): మేడిగడ్డ లక్ష్మీబరాజ్‌లోని 7వ బ్లాక్‌లో కుంగిన పిల్లర్ల పునరుద్ధరణ పనులు త్వరలో చేపడతామని నిర్మాణ సంస్థ ఎల్‌అండ్‌టీ తెలిపింది. ఈ మేరకు శనివారం ఒక ప్రకటనలో పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, నిర్దేశిత డిజైన్ ప్రకారం బరాజ్‌ను నిర్మించి 2019లో ప్రభుత్వానికి అప్పగించినట్టు పేర్కొంది. బరాజ్ వరుసగా ఐదు వరద సీజన్లను తట్టుకుని నిలబడిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసింది. పిల్లర కుంగుబాటు అంశంపై అధికారులు అధ్యయనం చేస్తున్నారని తెలిపింది. అధికారుల సిఫారసులకు అనుగుణంగా దెబ్బతిన్న బరాజ్ భాగాన్ని పునరుద్ధరిస్తామని వివరించింది.

చాట్‌జీపీటీకి పోటీగా 'గోర్క్'

న్యూఢిల్లీ, నవంబర్ 4: ఎలాన్ మస్క్‌కు చెందిన 'ఎక్స్‌ఏఐ' ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కంపెనీ ఇటీవల తన తొలి ఏఐ చాట్‌బాట్ మాడల్‌ను ఆవిష్కరించింది. 'చాట్ జీపీటీ'కి పోటీగా 'గోర్క్' అనే పేరుతో ఆవిష్కరించిన ఈ మాడల్‌ను కేవలం కొద్ది మందికి మాత్రమే అందుబాటులోకి తెచ్చింది. దీన్ని ఉపయోగించి ఎలాన్ మస్క్ తన సొంత సామాజిక మాధ్యమం 'ఎక్స్' (ట్విట్టర్) లో ఓ చాట్‌బాట్ ప్రివ్యూను షేర్ చేశారు. దీన్ని పరిశీలిస్తే ఓపెన్‌ఏఐ ఆధ్వర్యంలోని 'చాట్ జీపీటీ', గూగుల్‌కు చెందిన 'పామ్' మాదిరిగా 'గోర్క్' కూడా ఓ భారీ లాంగ్వేజ్ మాడల్ అని స్పష్టమవుతున్న ది. 'ఎక్స్' ద్వారా 'గోర్క్' రియల్–టైమ్ సమాచార అనుసంధాన తను కలిగి ఉంటుందని, ఇది ఇతర లాంగ్వేజ్ మాడళ్ల కంటే ఎంతో సానుకూలమైనదని మస్క్ తెలిపారు.

PUBLIC NOTICE

Our client "VASAVI" group of companies are carrying on business under firm names starting with M/s. "VASAVI" firms/companies having its VASAVI Corporate office at H.No.8-2-703/7/1 and 8-2-703/7/1/A, 4th Floor, Road No.12, Banjara Hills, Hyderabad - 500034, represented by its CMD **Sri. Yerram Vijay Kumar**, are the most reputed builders involved in construction of residential, commercial, high-rise apartments and infrastructure related activity in the country under the coined name as "VASAVI" which has acquired good name reputation and enjoys tremendous degree of investor confidence because of its continuous and rapid strides in performance in the field of construction since its inception about three decades back and it has grown consistently and expanded its activity by leaps and bounds and therefore the name "Vasavi" is now associated with real estate, infra, constructional activity & related activity.

Our client has notable accreditations, affiliations and bestowed with awards. Our client is also a recipient of awards and recognition from various reputed organisations associated in the field of Construction, Production, Installation, Marketing and Trading Services, Construction and Business Management and Administration, Office Functions all services.

In order to accord statutory protection to the trademark, our client has the registered trademark as "VASAVI" logo

VASAVI GROUP
You dream. We deliver.

Our client places great value on its intellectual property, has been diligent in protecting its trademark, and has obtained registration of trademark, which are valid and subsisting. All concerned should note that our client's trademark registrations are valid throughout India vide trade mark no: 3952734 in class 35, dated 22-09-2018.

Our clients have adopted Logo "VASAVI" and first one to start using the word "VASAVI" as a trademark, the said trademark is inherently distinctive in nature. Further, by virtue of the appreciable use of the trademark for more than 30years, the trademark is exclusively identified as belonging to our client who are into construction/infrastructure & related activity as mentioned above.

Our client states that they have been using the trademark "VASAVI" from its inception not to mention of appreciable use of the trademark for more than 30 years, which has, fetched a substantial reputation and goodwill to the trademark "VASAVI". That the construction & related activity that they have been carrying on till date to establish themselves in the field as an excellent/reputed company and with notable traditions, due to which they acquired affiliations by using the trademark "VASAVI" which is now inseparable from our client which has been built up all these years by sheer hard work, dedication and high integrity. Furthermore, our client has extensively used the said trademark and is active in major construction activity & related activity as mentioned supra, therefore the wide usage across the Internet has resulted in trademark "VASAVI" transcending regional boundaries and acquiring an enviable trans-border reputation.

Our client also warns all those who are using or intending or use the expression **"VASAVI"** in respect of any goods or services in which our client acquired Trade mark that such would constitute invasion upon the proprietary rights of our client vis-à-vis the Trade mark/corporate name **"VASAVI"** and our client would not hesitate to institute appropriate legal action against them, including criminal action.

The investing public, customers, channel partners, vendors, dealers, suppliers, service providers, bankers are hereby cautioned against such piracy and misrepresentation and are requested to bring to the notice of our client instances of such illegal acts and inducement. This would enable our client to institute appropriate steps against such firms/companies who are not only causing loss and damages to our client, but are acting to prejudice of the public as well.

Our client noticed that some person/s firm/s have surreptiously started business in real estate/construction& related activity using the fir